నందూరి సరోజాదేవి

# మానవత్వానికి మేలుకొలుపు

''తాతయ్యా! తాతయ్యా!'' అని పలుమార్లు తలచుకుంటూ ఎనిమిది సంవత్సరాల కుర్రాడు ఒకడు మర్రి చెట్టుకి ఆనుకుని, మొకాలిపైన తల పెట్టుక్కూర్చుని తనలోతానే కుమిలిపోసాగాడు. ఆ కుర్రవాడిని 'చిన్నా' అని పిలుస్తారందరూ.

చిన్నాకి వాళ్ల తాతయ్య కనిపించి రెండు రోజులు అయ్యింది. ఆ తాతయ్యకోసం కాళ్ళరిగేలా ఎక్కడెక్కడో తిరిగి వచ్చాడు. కాని, ఎక్కడా కనిపించలేదా ముసలాడు. ఒకవైపు కడుపులో ఆకలి మంటా! మరొకవైపు తాతకోసం ఆరాటం!! ఏం చేయడానికి పాలుపోని ఆపసిమనస్సున నెమ్మదిగా తెలియని బెంగ చోటుచేసుకోసాగింది.

''ఏరా, చిన్నా! ముసలాడు అగుపించాడా?'' చేతిలోనున్న కర్ర, భుజానికి వేళ్లాడే గుడ్డసంచీ ఆ సిమెంటు గట్టుమీద పెట్టి, తనూ చతికిలబడుతూ అడిగాడో వ్యక్తి.

''లేదు, కిట్టయ్య మావా. ఏడా అగుపించనేలేదూ. మరి! తాత ఏడికి పోయినాడంటావు? మరికరాడా?'' అని అడుగుతున్న చిన్న కళ్లల్లోంచి నీళ్లు కారాయి.

''ఛా! ఎందుకు రాడురా? అలా ఏడవమాక. బిచ్చానికి ఎన్నెన్ని చోట్లో తిరిగినానుగాని, ఏడా మీ తాత అగుపడనేలేదు. నువ్వేం బేజారు పడమాకు. వస్తాడులే!'' అని ఓదార్పుగా చిన్నా భుజం తట్టి, లేచాడా కిట్టయ్య అన్నవాడు.

అప్పటికే ఆ చెట్టు చుట్టూ వున్న గట్టుని చేరిన అల్లరి మూక ''చిన్నా! రారా ఆటలాడదాం?'' అంటూ చిన్నా చెయ్యిపట్టి లేవదీయసాగారు.

ఆ పిల్లల్ని చూస్తే, దరిద్రమంతా అక్కడే మూటకట్టి వుందా? అని అనిపించక మానదు. వాళ్లందరు 12 సం.ల వయస్సులోపువారే.

ఒకడికి లాగుంటే, మరొకడికి చొక్కాలేదు. తైల సంస్కారం లేని చింపిరి జుట్టులతో కొంతమంది వుంటే, ముక్కులు కారుతున్నా- చెమటలు దిగిజారుతున్నా తుడుచుకోవాలనే జ్ఞానం లేనివాళ్లు మరికొంతమంది.

వాళ్లకి జీవితమంటే.. 'రోజూ తల్లితోగానీ, అక్కతోబాటుగానీ రోడ్ల మీదికి పోయి అడుక్కోవడం, ఆపని అయిపోగానే ఇంటికి చేరి మట్టిలోను- బురదలోనూ ఆడుకోవడమే తెలుసు.

కానీ! చిన్నాని, అటువంటివేం లేకుండా పెంచాడు ఆ తాత. కనీసం తినడానికి డబ్బు ఎలా సంపాదించాలో కూడా తెలీదు చిన్నాకి. రోజూ తాత సంపాదించి తెచ్చిన రొట్టెముక్కో, కాస్తంత అన్నమో తిని కాలక్షేపం చేయడమే అలవాటయ్యింది వాడికి.

దాంతో, రెండు రోజులుగా తన తాతయ్య కనిపించకా, సమయానికి కడుపునిండకా.. చిన్నా ఆకలి బాధతో మెలికలు తిరగసాగాడు!

చాలీ చాలక కడుపులు నింపుకుంటూ, కాలాన్ని వెళ్లబుచ్చే ఆ గూడెవాసపు జనానికి- చిన్నా గురించి పట్టించుకునే ఆలోచనే లేదు. తెల్లవారగానే, అడుక్కోవడానికి బయటపడే- వాళ్లకా తీరికాలేదు.

''ఒరేయ్ చిన్నా! రారా!'' అని బ్రతిమాలసాగారా పిల్లలు మళ్లిమళ్లీ.

''నేను రాను, పోండిరా'' అంటూ ఈసారి వాళ్లని గట్టిగా విసుక్కున్నాడు చిన్నా.

''రావా, అయితే ఏడువు'' అంటూ చిన్నా నెత్తిమీద మొట్టికాయలు వేసి, పరుగులంకించుకుందా కోతి మూక.

చురుక్కుమంటున్న తలని చేత్తో పాముకుంటూ, దిక్కుతోచని వాడిలా వీధిలోకి వున్న చెక్కగేటు దగ్గరకి వెళ్లాడు చిన్నా!

ఆగేటు ముందు కర్ర ఊతంగా పట్టుకుని, ఒకపక్కగా కూర్చుని వుంది ముసలి అవ్వ ఒకత్తి. ఆమె దగ్గర చిన్నాకి బాగానే చనువుంది. అందుకే, అవ్వకి దగ్గరగా గొంతుకూర్చుని ''అవ్వా! చానా ఆకలౌతావుంది. కొనుక్కుందామంటే పైసలు లేవు. ఏదైనా పెడతావా?'' దీనంగా అడిగాడు చిన్నా.

ఆ అవ్వ కళ్లమీద చేతులుంచుకుని వాడిని పరీక్షగా చూస్తూ, ''ఏరా చిన్నిగా! మీతాత కానరాలేదా? ఏడికి పోయాడంటావురా? ఏ బండి కిందగనైన పడమాలేదు గందా?'' అని జాలిగా అంటూ..

ఒరేయ్! ''ఈరోజు నాకు పట్టెడన్నం కూడ ముట్టలేదురా. ఎవరో దరమాత్ముండు మాత్రం ఈ డబ్బులు వేసిండు'' అంటూ బొడ్లో దోపుకున్న డబ్బుల్లోంచి ఒక 10 పైసల బిళ్లని చిన్నా చేతిలో వుంచింది.

''దీంతో నేనేమైన కొని తినగలనులే అవ్వా'' అంటు ఉత్సాహంతో బయటకు పరిగెత్తాడు చిన్నా.

అది చూసి, 'ఎర్రినాగన్న' అని ముసిముసిగా నవ్వుకుంది ఆ అవ్వ.

• • •

చిన్నా తిన్నగా వెళ్లి అరటిపళ్ల బండి దగ్గర ఆగి, ఆ 10 పైసల బిల్లని ఇస్తూ ''ఆ పళ్లు మూడు ఇయ్యవా'' అనడిగాడు.

''ఏంటీ! బోడి పది పైసలకి మూడు అరటిపళ్లు కావాలా? ఈ డబ్బుకి ఒక్క పండు కూడా రాదు కానీ, వెళ్లు-వెళ్లు'' అని కసిరాడా పళ్లవాడు.

''మరి! ఆ పండెంతా?'' అమాయకంగా అడిగాడు చిన్నా.

''ఒకటీ పావలా. అది తెచ్చి కొనుక్కో'' అంటూ ఇంకో బేరం రావడంతో దృష్టి అటు మళ్లించాడా బండివాడు.

చిన్నాకి ఏం చేయడానికి పాలుపోలేదు. అయితే, అక్కడే పక్కగా ఒక బడ్డీ కొట్టు కనిపిస్తే వెళ్లి, ''అన్నా! ఈ పైసలకి తినడానికేమైన ఈయవా?'' అంటూ పదిపైసలని, ఒక సీసా మూత మీద పెట్టాడు.

''దానికేమొస్తుందిరా?'' అంటూనే, ఒక సీసాలోంచి 10 పైసలకి ఇచ్చే చాక్లెటు తీసి చిన్నా చేతిలో వుంచాడా బడ్డీవాడు.

ఆ తీపి చాక్లెట్‌ని చూసేటప్పటికి, చిన్నా నోరూరింది. గబగబా దాని పై కాగితాన్ని పీకేసి, ఆ బిళ్లని నోట్లో వేసేసుకుని పరవశంతో చప్పరించసాగాడు.

ఆ బిళ్ల తినడం పూర్తయ్యిపోగానే, తిరిగి చిన్నా కడుపులోని ఆకలి వేగంగా విజృంభించి, కేకలు వేయసాగింది. మళ్లీ అలాగే, కాళ్ళీడ్చుకుంటూ తాత కోసం కూడా కలయచూస్తూ.. నిస్పృహగా నడవసాగాడు. మరి కాస్సేపటికి చిన్నా ఒక చిన్న సందులోకి చేరుకున్నాడు.

అక్కడ ఒక డాబా ఇంటి ముందు, ఒకావిడ గిన్నిలోని అన్నాన్ని కిందవున్న సత్తు పళ్లెంలో పెడుతూ ''రాజా-రాజా'' అని వీధిలోకి చూస్తూ పిలవసాగింది.

ఆవిడ కేకకి, చిన్నా అటుగా చూసాడు. కింద పళ్లెంలో అన్నం కూడా కనిపించేటప్పటికి నోరూరిపోయింది. అంతే! గబగబా అటు పరిగెత్తాడు.

"అమ్మా! నాకు చానా ఆకలౌతూవుంది. కూసంత అన్నం పెట్టవా?" అనడిగాడావిడని.

"పోరా! పో! అన్నం లేదు. సున్నంలేదు" కసిరిందా విడ.

"అలా అనమాకమ్మా. కడుపు మాడిపోతున్నాది. మా తాతయ్య యాడికో పోయిండు. అందుమాలే ఇలా తిరుగుతున్నా. ఆ అన్నం నాకు పెట్టేయవా?" ఆశగా పళ్లెం వైపే చూస్తూ మళ్లీ అడిగాడు చిన్నా.

"పోతావా? తన్నమంటావా? అసలు ఈ కుక్కముండ ఎక్కడ చచ్చిందో?" అని సణుక్కుంటూ, 'రాజా' అని మరోమారు అరచిందావిడ.

"ఏమిటే! వీధిలో నిలబడి అంతలా అరుస్తున్నావు?" చొక్కా బొత్తాలు పెట్టుకుంటూ ఒకాయన ఆ ఇంట్లోంచి

అయితే, ఆ అన్నాన్ని చూసిన చిన్నాకి మాత్రం అడుగు వెనక్కి పడటంలేదు. వాళ్ల తిట్లని వాడు లెక్కా చేయటం లేదు. అందుకే, చివరకి వెర్రి ధైర్యం తెచ్చుకుని, రెండు అంగల్లో ఆ మెట్లుమీదకెక్కి, కిందవున్న సత్తుపళ్లేన్ని ఒక్కసారిగా రెండు చేతులతో అంది పుచ్చుకుని.. ఒక్క ఉదుటున వెనక్కి తిరిగి, పరుగులంకించుకున్నాడు.

అది చూసి ఆవిడ "దొంగా, దొంగా! అయ్యో మాపళ్లెం" అంటూ అరుపులు మొదలెట్టింది.

అది గమనించిన ఆవిడ భర్త కూడా, వెంటనే మెట్లు దిగి చిన్నా వెనుక పడ్డాడు.

ఈ గందరగోళాన్ని అటుగా వస్తున్న కానిస్టేబుల్ గ్రహించి, త్వరగా సైకిలు తొక్కుతూ చిన్నా వెంటపడి, వాడిని దొరకబుచ్చుకున్నాడు.

గాయి. 'ఆ అన్నం కోసమే కదా, తను ఇంత అవస్థ పడిందీ?' అని ఆ పసి మనసును కలచివేయగా, వెనక్కి తిరిగి ఆ అన్నాన్నే చూస్తూ, వాళ్లతో నడకసాగించాడు.

• • •

పోలీస్టేషన్లో తలదించుకుని ఫైల్ ఏదో తిరగేస్తున్న ఎస్.ఐ. వాళ్ల అలికిడికి తల ఎత్తి "ఏమిటీ?" అనడిగాడు.

ఆ కానిస్టేబుల్ ఎస్.ఐ.కి సెల్యూట్ చేసి నిలబడి, "సార్! వీడు దొంగతనం చేసి పరిగెడుతూంటే పట్టుకున్నాను" అని గర్వంగా చెప్తూ, ఆ పళ్లేన్ని ఆయన ముందు పెట్టి, చిన్నాని తల పట్టుకుని ఎస్.ఐ. వైపు తోసాడు.




బయటకి వచ్చాడు.

"ఈ కుక్క ఎక్కడికి పోయిందో? ఎంత పిలిచినా రావటంలేదు" అందావిడ విసుగ్గా.

"అమ్మా! ఆ గుప్పెడు అన్నం నాకు పెట్టమ్మా. మీకు పుణ్యముంటదీ" నీళ్లు నములుతూ తన ధోరణిలో తాను అడుగుతూనే వున్నాడు చిన్నా.

"ఏవండీ! వాడిని ఒక్క తన్ను తన్నండీ. ఈ అన్నం పెట్టమని ఇందాకటి నుండి చంపుకు తింటున్నాడు" మొగుడికి ఫిర్యాదు చేసిందా పెళ్లాం.

"పోరా! గాడిదలా వున్నావు. పని చేసుకోలేవూ?" ఆ ఇంటాయనకి కూడా చిన్నా మీద కనికరం కలగలేదు.

ఆ ఇంటాయన కూడా ఒగరుస్తూ అక్కడికి చేరుకుని, "వెధవా! ఈ పళ్లాన్ని దొంగతనం చేస్తావా? ఎంత ధైర్యం నీకూ?" అంటూ చిన్నా చెవి మెలితిప్పసాగేడు.

చిన్నాకి చెవి నొప్పెట్టి "అమ్మో!" అంటూ తల అటు, ఇటూ విదిలించాడు.

"మీరు ఉండండి సార్. ఈ చిల్లర దొంగవెధవలు ఎక్కువైపోయారు? వీడి పని పోలీస్టేషన్లో తేలుద్దాం" అనంటూ ఆ కానిస్టేబుల్ చిన్నాచేతిలోవున్న సత్తుపళ్లేన్ని లాగి, అందులోని అన్నాన్ని పక్కకి పడేసి.. వాడిని తీసుకుని, ఆ ఏరియా పోలీస్టేషన్కి బయలుదేరాడు.

నేలపాలైన అన్నాన్ని చూస్తే చిన్నా కళ్లల్లో నీళ్లు తిరి

"ఏరా! దొంగతనం చేసావా?" ఎస్.ఐ. గదమాయింపుగా చూస్తు చిన్నాని అడిగాడు.

"నేను దొంగను కాదు సారూ. మరేమో! మరేమో! నాకు ఆకలౌతోంటే, అన్నం పెట్టమని ఈళ్లని అడిగానూ" అని ఆ ఇంటాయన్ని చూపిస్తూ, చిన్నా చెప్పబోయాడు.

"వీడు వొట్టి దొంగ వెధవండీ. వాడి మాటలు నమ్మకండి" ఆ ఇంటాయన కంగారుగా మధ్యలో కలగచేసుకోబోయాడు.

"మీ పేరూ?" ఆయన్ని అడిగాడు ఎస్.ఐ.

"నాపేరు సోమేశ్వర్రావు అండీ!"

"సోమేశ్వర్రావుగారూ! మీరు కాస్సేపు ఆగండి.

## మెంటల్



''మీవారికి మెంటలొచ్చి తగ్గిందని విన్నాను. ఎవరు బాగుచేశారు?'' అడిగింది అనంతలక్ష్మి.

''ఓ మూడ్నెల్లపాటు నేనూ మా పుట్టింట్లో ఉండొచ్చేసరికి దానంతటకి అదే తగ్గిపోయింది'' చెప్పింది భాగ్యలక్ష్మి.

అంతే! వెంటనే అనంతలక్ష్మి కూడా పుట్టింటికి ప్రయాణమైంది. తన భర్తకి కూడా మెంటల్ దానంతటికదే తగ్గిపోతుందని!

## సింపుల్

''నీ భార్య నువ్ చెప్పే ప్రతిదానికీ తలూపుకుంటుందా? అంత 'కంట్రోల్'లో ఎలా ఉంచగలుగుతున్నావ్?'' ఆశ్చర్యంగా అడిగాడు అవతారం.

''వెరీ సింపుల్! ఇలాంటిదే ఇంకో పట్టుచీర కొనివ్వనా?.. ఈపూట బంగాళదుంపల వేపుడు చేస్తా సరేనా?.. ఈరెండో కాలు కూడా వొత్తనా?.. అన్నీ ఇలాంటిమాటలే మాట్లాడుతుంటాను తనతో...'' గొప్పగా చెప్పాడు గోవిందం.

## శంక


శంకర్రావుకి చిన్నప్పట్నుంచీ ప్రతిదాన్నీ శంకించే స్వభావం ఎక్కువ. ఆ స్వభావం అతన్తో పాటే ఎదుగుతూ వచ్చింది. ఒకసారి కడుపునొప్పొచ్చి హాస్పిటల్కెళ్తే అతన్ని క్షుణ్ణంగా పరీక్షించి-

''నీ కడుపులో కంతి పెరుగుతోంది. దాన్ని ఆపరేషన్ చేసి తీసెయ్యాలి'' అన్నాడు డాక్టర్.

దానికి శంకర్రావ్ వెంటనే ఇలా అడిగాడు-

''అంతేనా లేక నా కిడ్నీ కాజేసి అమ్ముకుంటారా?''

- పరిమళాకిశోరి




ముందు ఆ కుర్రాడిని చెప్పనిద్దాం'' అని ఆజ్ఞాపించి, ''ఊ! చెప్పరా?'' అంటూ చిన్నావైపు చూసాడు ఎస్.ఐ.

''మరండీ! ఏం జరిగినాదంటే.. మా తాతయ్య రెండు దినాలుగా అగుపించటంలేదండీ. అప్పటి నుండి ఏం తినమాక, ఆకలౌతూవున్నా అలాగే వున్నానండి. ఈవేళ మా అవ్వ 10 పైసలు ఇస్తే, తీపి బిళ్ల కొనుక్కుతిని.. మల్లె మా తాతను ఎతుకుతూ రోడ్డు మీద నడస్తావుంటే, ఈళ్లింటికాడ అమ్మ అన్నం ఈ పళ్లెరంలో పెడుతు కనిపించినాది. నేనెళ్లి నాకూ అన్నం పెట్టమని అడిగినానండీ.

సారూ! అందుకు ఈళ్లు తిట్టినారండీ. కాని, నేను ఆకలి తట్టుకోమాలేక ఈ అన్నం పళ్లెరాన్ని తెచ్చేసినానండీ. నేనంతకన్నా ఏం సేయనేలేదు సారూ. ప్రమాణికమండీ'' అంటూ చిన్నా నెత్తిమీద చెయ్యుంచుకున్నాడు.

ఈసారి ఎస్.ఐ. దృష్టి సోమేశ్వర్రావు మీదికి మళ్లింది.

''గాడిదలావున్నాడు. పని చేసుకోలేడాండీ? మేం కష్టపడి సంపాదించేది ఈ ముష్టివెధవలకి పెట్టడానికా? ఏదో, ఇంటి ముందు అస్తమానూ కాపలాగా పడి వుంటుందని జాలిపడి, ఆ వీధి కుక్కకి అన్నం పెడుతుంటే.. ఈ వెధవ పళ్లెం కాజేస్తాడా? రిపోర్టు రాసుకుని, రాస్కెల్ని జైల్లో పడేయండి.'' కాస్తంత కూడా కనికరం చూపించకుండా, అసహ్యంగా మాటలనసాగేడు సోమేశ్వర్రావు. కానీ, అది చెవిన పడిన ఎస్సై మాత్రం, ఇంక భరించలేనట్టు లేచి నిలబడి ''స్టాపిట్ అయినే'' అని గట్టిగా అరిచాడు. ఆ అరుపుకి సోమేశ్వర్రావు భయంతో బిక్కచచ్చిపోయాడు.

చిన్నా హడలిపోతూ వెనక్కి అడుగువేసాడు!

''ఏమిటండీ! ఏమిటి, మీరు మాట్లాడేదీ? అలా అనడానికి సిగ్గు అనిపించటంలేదూ? అసలు మీరేం చదివారు, ఏం ఉద్యోగం వెలగబెడ్తున్నారు? మీకు సంస్కారం అనేది ఏకోశానైనా వుందా అని. లేకపోతే, ఒక పసివాడు పట్టెడు అన్నం అడిగితే- పెట్టడానికి మీకు మనస్సొరాలేదు, పైగా ఆ ఊర కుక్కకి అన్నం పెట్టడం గురించి మాట్లాడుతున్నారా?

ఈ వెధవ సత్తు పళ్లేనికి ఒక కంప్లయింట్ కూడానూ? ఛీ, ఛీ.. మీలాంటి వాళ్లని చూస్తేనే చిరాకు కల్గుతోంది.''

ఏమనడానికీ తోచనట్టు సోమేశ్వర్రావు ఆ ఇన్స్పెక్టర్వైపు వెర్రి చూపులు చూడసాగాడు!

''ఈ లేనివాళ్లు చిన్నతనంలోనే ఇలా తయారవ్వడానికి, వాళ్ల దరిద్రమేకాదు.. సగం మనలాంటి వాళ్లంకూడా కారణమే! మీరు కనుక, కాస్త అన్నం వాడికి పెట్టుంటే.. వాడు ఈ పళ్లేం దొంగిలించవలసిన అవసరమే రాకపోనుకదా?''

''అది కాదండీ?'' సోమేశ్వర్రావు ఏదో అడ్డు చెప్పబోయాడు.

దానికి ఎస్.ఐ. వారింపుగా చూస్తూ... ''మీరింకేం చెప్పనవసరంలేదు. ఇకనైనా లేనివాళ్లపట్ల కాస్తంత జాలి, దయా చూపించండి'' అంటూ జేబులో నుండి పర్సు తీసాడు.

''కానిస్టేబుల్!''

''ఎస్సార్!'' అని ముందుకు వంగేడతను.

''ఇదిగో! ఈ 50 రూపాయలు తీసికెళ్లి, ఆ కుర్రవాడి కడుపునిండా అన్నం పెట్టించు.''

''అలాగే సార్!'' అంటూ ఆ నోటు తీసుకున్నాడు కానిస్టేబుల్.

''చూడు బాబూ! నీకు వాళ్ల ఇంటిదగ్గర అన్నం దొరకలేదనుకో.. మరొకచోట అడగాలి. అంతేకాని, ఇలా పళ్లెం ఎత్తుకురాకూడదు. అంతేకాదు, ఇకపై నువ్వు మీ తాతయ్యకి చెప్పి బడిలో చదువుకో. చదుకున్నావంటే.. ఉద్యోగంచేసి హాయిగా బ్రతకవచ్చు. ఇంక ఇలా అన్నం అడుక్కునే పనే వుండదు'' కుర్రవాడి తలమీద రాసి చెప్పాడా ఎస్.ఐ.

''అలాగే సారూ! నేను మీరు సెప్పినట్టుగానే ఇంటా'' ఆనందంగా చెప్పాడు చిన్నా.

''గుడ్ బాయ్! వెళ్లు. అతనితో వెళ్లి కడుపునిండా భోజనం చెయ్యి.''

''అలాగే'' అని తలవూపి, ''దండాలయ్యా'' అంటూ కానిస్టేబుల్తో వెళ్లిపోయాడు.

''నేను ఇంక వెడతానండీ!'' నీళ్లు నములుతూ చెప్పాడు సోమేశ్వర్రావు.

''చూడండి సోమేశ్వర్రావుగారూ! నేనేదో ధర్మాత్ముడినని, మీ ముందు ప్రకటించుకోవడానికి వాళ్లకి ఆ 50 రూపాయలు ఇవ్వలేదు. రెండు రోజులుగా తిండిలేని ఆ చిన్నవాడిని చూస్తే, హృదయం ద్రవించి ఇచ్చాను.

మనలో చాలామందికి జేబుల నిండా డబ్బు వుండి, రోజూ రెండు పూటలా నాలుగు వేళ్లూ లోపలికి పోయేలా తిండి తినే అవకాశం వుంది కనుక, వాళ్ల ఆకలి బాధ మనకి అర్థం కాకపోవొచ్చును. ఆ అన్నార్తుల ఘోష మన చెవులకే సోకకపోవొచ్చును.

కాని, మానవత్వంతో కాస్త ఆలోచిస్తే, మనకి తెలియని విషయమంటూ బహుశా ఏదీ ఉండదేమోనూ?''

ఆ ఎస్.ఐ. మాటలు వాడి బాణాల్లా వెళ్లి, సోమేశ్వర్రావు హృదయాన్ని తాకాయి.

''మన దేశంలో ఎంతోమంది పేదవాళ్లు ఉన్నారు. మనం వాళ్లందరినీ ఉద్ధరించలేకపోవచ్చును. కనీసం, మన కంటిముందు కనిపించినప్పుడైనా, వాళ్లకి తగినంత సహాయం చేయగలగాలి.''

సోమేశ్వర్రావు వెనుతిరగ్గానే..

''సోమేశ్వర్రావుగారూ, ఇదిగోండి, మీ సత్తుపళ్లెం'' అంటూ ఎస్.ఐ. టేబుల్ మీదున్న దాన్ని లాఠీతో నెమ్మదిగా నెట్టాడు.

సోమేశ్వర్రావు సిగ్గుగా ఆ పళ్లేన్ని చేతిలోకి తీసుకుని, తల దించుకుంటు వెళ్లిపోయాడు.

★